# జీవిత బీమా ఏజెంట్లకు
# పింఛను పథకం అవసరం

**విజయవాడ:** ఎల్‌సీఐ ఏజెంట్లకు ఈ ఏడాదికల్లా పింఛను పథకాన్ని అమలుచేయాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు హెచ్.ఎం.జైన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మచిలీపట్నం డివిజన్ కృష్ణా, గుంటూరు జిల్లాల ఎల్ఐసీ ఏజెంట్ల సర్వసభ్య సమావేశం ఆదివారం ఆంధ్రా లయోలా కళాశాల ఆడిటోరియంలో జరిగింది. జైన్ మాట్లాడుతూ ఏజెంట్లకు వెల్ఫేర్, ప్రావిడెంట్ ఫండ్ కల్పనకు కృషి చేస్తానన్నారు. ఇప్పటి వరకు మనీబ్యాక్, చిల్డ్రన్స్ పాలసీలపై లోను సౌకర్యం కల్పించుకున్నామన్నారు. గ్రాట్యూటీని లక్ష నుంచి రూ. రెండులక్షలు పెంచామని, బృంద బీమా కూడా రూ. 50 వేల నుంచి రూ. 5లక్షల వరకు పెంచి విజయం సాధించామని చెప్పారు. దేశంలోని అన్ని బీమా డివిజన్లలో కెల్లా మచిలీపట్నం ఎల్ఐసీ డివిజన్‌మార్గదర్శకంగా నిలుస్తుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బి.మార్కండేయులు అన్నారు. తమ డివిజన్‌లో 15 వేల మంది ఏజెంట్లున్నారని, వారి బాగోగుల కోసం కమిటీ పనిచేస్తుందన్నారు. ఎల్ఐసీ ఏజెంట్లకు ఎప్పటికప్పుడు అవసరమయ్యే విజ్ఞానాన్ని అందించడానికి ఆయా డివిజన్ల వారీగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎల్ఐసీ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ గణపతిరావు, కోశాధికారి పీఎస్ఎన్.మూర్తి, మచిలీపట్నం డివిజనల్ మేనేజర్ మల్లిఖార్జునరావు, మార్కెటింగ్ మేనేజర్‌సుందర్‌రాజన్‌లలో పాటు సౌత్‌సెంట్రల్ జోన్ సభ్యులు శరణప్ప, కె.వి.సుబ్బయ్య, జయప్రకాషరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం మచిలీపట్నం డివిజన్ నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా బి.మార్కండేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రాంబాబు, కోశాధికారిగా టి.పద్మనాభుడు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎల్ఐసీ ఏజెంట్లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు డివిజన్ల ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు.



హాజరైన ఎల్ఐసీ ఏజెంట్లు